PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

పూర్వసంపాదకులు: నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి:75 సంచిక:45 29.10.2004 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

# CAR ZONE



మీ కార్లకు A to Z ఎక్స్‌ట్రా ఫిట్టింగ్స్‌తో పాటు Sun Control Film మరియు ఆడియో సిస్టమ్స్ & సెంట్రల్ లాకింగ్ Power Windows, Company Seat Covers సరసమైన ధరకే లభించును.

AUT ● COP XS

Current Office Centre, Opp: Andhra Bank, Dargamitta, Nellore. Ph: 5529991, Cell: 94406 91303

# మట్టిగా మారుతున్న బంగారం!

న్యాయం కాపాడడమనే కాదు, కాపాడుతున్నట్లు కూడా కన్పింప చేయాలి అన్నది న్యాయస్థానాలు పాటించే సాంప్రదాయం. పరిపాలనకు కూడా అది వర్తిస్తుంది. నీతిగా, సమర్థంగా పరిపాలించడమే కాక, ఆ ధోరణిలో పరిపాలన



నడుస్తున్నట్లు కూడా కన్పింపచేయడం ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాధినేతల బాధ్యత. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు దాన్ని పూర్తిగా విస్మరిస్తున్నట్లు కన్పడుతున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వూరకే అధికారంలోకి రాలేదు. ఎన్నో త్యాగాలు, ఎంతో ప్రయాస, ఎన్నో పోరాటాలు, ఎంతో ఓర్పుల ఫలితంగా ప్రజలలో కాంగ్రెస్ పట్ల వుండిన దురభిప్రాయాలు, ద్వేష భావనలు తొలగి అందలం దక్కింది. తెలుగుదేశం పార్టీ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నేతలకు జరిగిన నష్టం ఏమీ లేదు; వారు సుఖంగానే తమ వ్యాపారాలు, సాపారాలు చేసుకున్నారు; ప్రతిపక్ష పదవులు అనుభవించారు. కానీ గ్రామ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రం ఎంతో నష్టపోయారు; ఎంతగానో నలిగిపోయారు. వారి త్యాగం, వారు చూపిన ఓర్పులతో పోలిస్తే నేతల కష్టం లెక్కలోనిది కాదు. అంతటి శ్రమతో నిర్మించుకున్న ప్రభుత్వ సౌధాన్ని పదిలంగా కాపాడవలసిన బాధ్యత ముఖ్యమంత్రిదే. కానీ అదే జరగడం లేదు.

పదవీ ప్రమాణ స్వీకారం చేయగానే రాజశేఖరరెడ్డి గారు తీసుకున్న నిర్ణయాలు ఇటు ప్రజలను, అటు కాంగ్రెస్ కార్యకర్తలను ఎంతగానో సంతోష పెట్టాయి. ఉచిత విద్యుత్, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణ శపథం వంటి వాటి వల్ల ఆయన ప్రతిష్ట అమాంతం ఆకాశానికి ఎదిగింది. తాము కాంగ్రెస్‌కు ఓటు చేసి మంచిపని చేశామని తృప్తి పడ్డారు ప్రజలు. అయితే ఆ సంతృప్తి ఇప్పుడు అసంతృప్తిగా మారుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విధానపర నిర్ణయాలు; ఆచరణకు అనుసరిస్తున్న పద్ధతులు అందుకు కారణం. పరిపాలనపై పూర్తిగా అదుపు తప్పిపోతున్నా పట్టించుకోకుండా కాలక్షేపం చేయడం కూడా ఒక కారణం. రాజశేఖరరెడ్డి గారిపై ప్రజలకు పూర్తి విశ్వాసం వుంది; ఆయనపై ఇప్పటి వరకు ఎవరూ ఎటువంటి అవినీతి ఆరోపణలు చేసే అవకాశం ఇవ్వలేదు. కానీ ప్రభుత్వ పరంగా మాత్రం గబ్బు గబ్బుగా వుంది పరిస్థితి. మంత్రుల పాటికి మంత్రులు; ఎమ్మెల్యేల పాటికి ఎమ్మెల్యేలు; జిల్లా, తాలూకా స్థాయి నేతల పాటికి వారు - ఎవరికి ఎంత దొరికితే అంత జవురుకుందామన్న తపనతో, యావతో, ఆలస్యమైతే ఛాన్స్ తప్పిపోతుందన్న ఆదుర్దాతో; మరొకరు తన్నుక పోతారేమోనన్న ఆదుర్దాతో ప్రభుత్వ ధనాన్ని జుర్రుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు చూసేవారికి, వినేవారికి రోత కల్గిస్తున్నాయి. ఈ అవకాశాన్ని అదునుగా తీసుకుని అధికార యంత్రాంగం మరింత నిర్భీతిగా దోపిడీకి సమాయత్తమవుతుంది. దినపత్రికలు, టీవి ఛానళ్లు ఈ అవినీతి భాగోతాలపై పుంఖాలు పుంఖాలుగా వార్తా కథనాలు వెలువరిస్తున్నాయి. రోజూ అవి చదివి,

**మంత్రుల పాటికి మంత్రులు, ఎమ్మెల్యేల పాటికి ఎమ్మెల్యేలు, జిల్లా, తాలూకా స్థాయి నేతల పాటికి వారు, అధికార యంత్రాంగం, ఎంత దొరికితే అంత ధనాన్ని జవురు కోవడానికి చేస్తున్న ప్రయత్నాలు చూసేవారికి, వినేవారికి రోత కల్గిస్తున్నాయి.**

తరువ 7వ పేజీలో

# టెండర్ల కేసులో తీర్పు రిజర్వు!

నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో కాంట్రాక్టర్ల ఎంపికపై జమీన్‌రైతు సంపాదకుడు నెల్లూరు డోలేంద్ర ప్రసాద్ హైకోర్టులో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వాజ్యంపై వాదనలు పూర్తి అయ్యాయి. న్యాయమూర్తులు తీర్పును రిజర్వులో పెట్టారు. ఇంత భారీ ప్రాజెక్టుల నిర్మాణం కేవలం తొమ్మిది మంది కాంట్రాక్టర్లను ఎంపిక చేయడం వల్ల వేలాది కోట్ల రూపాయల ధన దోపిడీకి ఆస్కారం కల్గుతుంది అనే ఆరోపణతో ఈ కేసు దాఖలు చేయడం జరిగింది. జమీన్‌రైతు పక్షంగా సీనియర్ న్యాయవాది డి.ప్రకాష్‌రెడ్డి; ఆయనకు మద్దతుగా ఎస్.నిరంజనరెడ్డి వాదించారు. ప్రభుత్వ పక్షంగా అడ్వొకేట్ జనరల్ సుదర్శనరెడ్డి గారితో పాటు; ప్రభుత్వ వాదనకు మద్దతుగా కాంట్రాక్టర్ల తరపున న్యాయవాదులు మరికొందరు వాదించారు.

జమీన్‌రైతు వాదనలలో విస్తృత అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను తొమ్మిది మందికి అప్పగించడం వల్ల వారు తమలో తాము కుమ్మక్కై, అయ్యే,

తరువ 6వ పేజీలో

## సంరక్షణ

(మానసిక వికలాంగుల పునరావాస పరిశోధనా కేంద్రం)

3వ వార్షికోత్సవ ఆహ్వానం

దేశంలోనే ప్రప్రథమంగా

**మానసిక వికలాంగుల సాంస్కృతిక మరియు ఆరోగ్య బాలల పోటీలు - 2004**

(14 సం॥లోపు మానసిక వికలాంగులైన పిల్లలకు మాత్రమే)

తేది: 31-10-2004, ఆదివారం సమయం: సా॥ 3-00 నుండి

స్థలం : రేబాల లక్ష్మీనరసారెడ్డి పురమందిరం (టౌన్‌హాల్), నెల్లూరు.

సాంస్కృతిక మరియు ఆరోగ్య బాలల పోటీల ప్రారంభకులు

**గౌ॥ శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి**

ప్రాథమిక విద్యా శాఖా మంత్రి, ఆం. ప్ర.

"ది టాబ్లెట్" ఆరోగ్య మాస పత్రిక ప్రారంభకులు

**గౌ॥ శ్రీ ఆనం వివేకానందరెడ్డి**

ఎమ్మెల్యే, నెల్లూరు

ముఖ్య అతిథులు

శ్రీ ఆర్. సుందరవదన్, ఐఎఎస్

కమీషనర్, వికలాంగుల సంక్షేమ శాఖ, ఆం.ప్ర.

శ్రీ బి.రాజశేఖర్, ఐఎఎస్.,

జిల్లా కలెక్టర్, నెల్లూరు

శ్రీ బి.శశిధర్‌రెడ్డి, ఐపిఎస్.,

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, నెల్లూరు.

గౌరవనీయ అతిథులు

ప్రొఫెసర్ కమలనాథన్, M.A. M.Litt., Ph.D.,

మెంబర్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, న్యూ ఢిల్లీ.

మెంబర్, నేషనల్ స్టీరింగ్ కమిటీ, ఐడిపిఎడి, ఐసిఎస్ఎస్ఆర్, న్యూ ఢిల్లీ.

డా॥ కె.పాండియన్, M.D., D.M.,

పీడియాట్రిక్, న్యూరాలజిస్ట్, కె.కె.టి. చైల్డ్ ట్రస్ట్ హాస్పిటల్, చెన్నై.

డా॥ రవిశేఖర్ రెడ్డి, M.D., D.M.,

అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ న్యూరాలజీ, ఎస్.ఆర్.ఎం.సి, చెన్నై.

ప్రొఫెసర్ పి.జయచంద్రన్, M.A.,M.Litt., M.S.(U.S.) Ph.D. (U.S.)

సైకాలజిస్ట్ & స్పెషల్ ఎడ్యుకేటర్,

డైరెక్టర్, విజయ హ్యూమన్ సర్వీసెస్, చెన్నై.

**డా॥ టి.రవికుమార్,** M.D., D.C.H.,

Chief Consultant of RICH Hospitals

Founder & Trustee of VLCT & RC,

Nellore.

**శ్రీమతి టి.వసంతలక్ష్మి రవికుమార్,**

Chairperson of VLCT & RC

Managing Director of RICH Hospitals,

Nellore.

## వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ & రీసెర్చ్ సెంటర్

(రవి చిన్నపిల్లల ఆస్పత్రి వారి అనుబంధ సేవా సంస్థ)

## బంగారం

మొదటి పేజీ కొరవ

చూసి ప్రజలలో ఒక విధమైన నిర్వేదం మొలకెత్తుతున్నది. కాంగ్రెస్‌వాదుల బుద్ధులు కుక్క తోకల వలె వంకర అన్న భావన బలపడుతున్నది. నిజానికి తెలుగుదేశంతో పోలిస్తే ఇప్పుడు జరుగుతున్నది కొంచమే. కానీ ఈ కొంచం కూడా భూతద్దంలో వలె కన్పడి, ముఖ్యమంత్రికి ప్రభుత్వం మీద అదుపు లేదు అనే అభిప్రాయం బలపడుతున్నది.

కొంతమంది చేతికి మట్టి ఇచ్చినా బంగారుగా మార్చుకుంటారు; కానీ రాజశేఖరరెడ్డి గారి చేతికి బంగారం వంటి ప్రభుత్వాధికారం ఇస్తే - మట్టిగా మారుస్తున్నారన్న ఆవేదన ప్రతి ఒక్కరిలో కల్గుతున్నది. మంత్రులను అదుపు చేయడంపై ఎటువంటి దృష్టి పెట్టడం లేదు ముఖ్యమంత్రి. కొందరు మంత్రులు తమ శాఖలోని చిన్న చిన్న ఉద్యోగుల బదలీలకు కూడా లక్షలకు లక్షలు లంచాలు తీసుకుంటున్నారు. ఇదేమీ రహస్యంగా జరగడం లేదు. బహిరంగంగా తమ పేషీలోనే బేరసారాలు చేస్తున్నారు. మంత్రితో పాటుగా తమకూ కొంత ముట్ట చెప్పాలని పేషీ సిబ్బంది పట్టుబడుతున్నారు. పిఎలు, పిఎస్‌లకు వాటా ఇవ్వకుంటే మంత్రి చెప్పిన కాగితాలు చేతికి రావడం లేదు. మంత్రుల అనుచరులతో పాటు; ముఖ్యమంత్రి సన్నిహితులు కూడా కన్పడినవారినందరి దగ్గరకు వెళ్లి మీకేదైనా పని వుంటే చెప్పండి, చేసి పెడుతాము అని తిరుగుతున్నారు. ఈ వరస చూసిన ఎమ్మెల్యేలు తమ స్థాయిలో ఫైళ్లు పట్టుకుని తిరుగుతున్నారు. నాలుగు రూకలు వచ్చే పని ఏదీ దొరకనప్పుడు వీరికి అనువుగా కన్పడుతుండేవి బదలీలే. ఈ వ్యవహారాలంతా రచ్చకెక్కుతున్నాయి. పత్రికలలో వార్తలు వస్తున్నాయి. అవి ప్రజలలో చర్చకు వస్తున్నాయి.

వీటన్నికంటే ముఖ్యమైనది - నక్సల్ వివాదం. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చాము అనే ఏకైక కారణంతో ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం, నక్సల్స్ పట్ల అనుసరిస్తున్న వైఖరి ఆ ప్రభావం కల్గిన జిల్లాలలో తీవ్రమైన ప్రజాగ్రహానికి దారి తీస్తున్నది. ప్రభుత్వ చేతగానితనాన్ని; అలసత్వాన్ని ఆసరాగా తీసుకున్న నక్సల్ గ్రూపులు గ్రామాలలో అరాచకం సృష్టిస్తున్నారు. ఏకె 47 వంటి తుపాకులు చేతపట్టుకుని గ్రామాలలోకి బహిరంగంగా వచ్చి, భూములు పందారం చేస్తున్నారు. పెద్ద పెద్ద భూస్వాములు భూసంస్కరణలలో దాచిపెట్టిన భూములకు ఈ పంపకం పరిమితం కావడం లేదు. పదెకరాలకు, పాతికెకరాల రైతుల విషయంలోనూ నక్సల్స్ అదే కఠినత్వంతో వ్యవహరిస్తుండడంతో గ్రామాలలో అశాంతి పుడుతున్నది. మరొక ప్రక్క రిజర్వ్ ఫారెస్ట్ భూములను కూడా ఆక్రమిస్తున్నారు. పెద్ద పెద్ద చెట్లను కూడా నిర్దాక్షిణ్యంగా నరికి పారేస్తున్నారు. కొన్ని వేల ఎకరాల అటవీ భూమి ఇట్లా ఆక్రమణలకు గురై పోయింది ఇప్పటికే. ప్రభుత్వం ఇదే అలసత్వంతో వ్యవహరిస్తే ఒకటి రెండు నెలల్లో ఫారెస్ట్ భూమి అనేది మిగలకుండా పోయే ప్రమాదం కన్పిస్తున్నది.

ఈ భూపంపకాల వల్ల గ్రామాలలో ఎటువంటి ప్రమాదకర పరిణామాలు వచ్చేది ప్రభుత్వం గమనించడం లేదు. నామ మాత్రంగా కేసులు పెట్టడం తప్ప పోలీసులు ఎటువంటి చర్యలూ తీసుకోలేక పోతున్నారు. అడవిలో దాగిన నక్సల్స్‌పై కేసులు పెడితే ఏమౌతుంది? భూఆక్రమణలను నివారించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయకుంటే - తుపాకులు, బాంబుల వాడకం అలవాటు వున్న రాయలసీమ గ్రామాలలో భూస్వాములు, రైతులు కలిసి తమ స్వంత సైన్యాలను నిర్మించుకునే ప్రమాదం కన్పిస్తున్నది. ఆ విషయం ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారే స్వయంగా చెప్తున్నాడు. ఒక సాయుధ పోరాటాన్ని అనుమతిస్తే మరిన్ని సాయుధ పోరాటాలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. ఒక ముఖ్యమంత్రి అటువంటి మాటలు మాట్లాడే పరిస్థితి రావడం కంటే దురదృష్టం ఈ రాష్ట్రానికి వేరొకటి వుండదు.

రాక రాక అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన అవకాశాలను ఇట్లా దుర్వినియోగం చేసుకోవడం బాధాకరం. ముఖ్యమంత్రి ఇప్పటికైనా స్పృహలోకి వచ్చి, తన తప్పులు తెలుసుకుని, ప్రభుత్వాన్ని గాటిలో పెట్టడం ఆయన రాజకీయ భవిష్యత్తుకే మంచిది. అందులో ఏ మాత్రం ఆలస్యం చేసినా ఆయనతో పాటుగా కాంగ్రెస్ పార్టీ సైతం తిరిగి కోలుకోలేని రీతిలో పతనమైపోతుంది. అందుకు ప్రథమ సూచిక మొన్న ఉప ఎన్నికల్లో ఆసిఫ్‌నగర్‌లో జరిగిన ఓటమి ప్రభావం; జాగ్రత్త పడకుంటే రేపు ఫిబ్రవరిలో జరగనున్న మునిసిపల్ ఎన్నికలు పార్టీ ప్రాభవ అంతానికి తుది సంకేతాలౌతాయి.

## సణుగుడు

2వ పేజీ కొరవ

ప్రవేశంలోనే ఒక గిన్నెలో చాక్లెట్లు, మరో గిన్నెలో చెగోడీలు వుంచి పెడుతున్నారు. వచ్చిన వారికి ఏది ఇష్టమైతే అవి, కోరినన్ని తీసుకోవచ్చు. రెండూ కలిపి తీసుకున్నా అభ్యంతర పెట్టేవారు లేరు. ఆ గిన్నెలు ఖాళీ కాగానే వెంటనే తెచ్చి నింపుతున్నారు. సిఎం దర్శనం జరిగినా జరగకపోయినా; వెళ్లినపని జరిగినా జరగకపోయినా ఈ చాక్లెట్లు, చెగోడీలుతింటూ కాలక్షేపం చేయవచ్చు. మధ్య మధ్యలో యూత్ కాంగ్రెస్ వెంకటరావు వంటివారు అక్కడకువస్తే పచ్చి మిరపకాయ బజ్జీలు తిన్నంత సంతృప్తి కల్గించే వేడి వేడి మాటల యుద్ధ సన్నివేశాలతో మరింత మంచి కాలక్షేపం. ఎన్ని జన్మ లెత్తినా చంద్రబాబు తరమౌతుందా ఇది?



జ్యోతిష్కుడు స్వర్గీయ సురభి రామయ్య మనుమరాలు శ్యామలదేవి, రామకృష్ణల వివాహం 27తేది నెల్లూరు ఇందిరాభవన్‌లో ఘనంగా జరిగింది.




## శాంపిల్స్

5వ పేజీ కొరవ


కూడా ఆసక్తిని కనపరుస్తున్నారు. గతంలో బుచ్చి డాక్టర్లకు మెడికల్ రెప్రజెంటేటివ్స్ పెద్ద మొత్తంలో శాంపిల్స్ యిచ్చేవారు. ప్రస్తుతం నామ్ కే వాస్తేగా యిస్తున్నారు. ఎక్కువ మొత్తంలో శాంపిల్స్‌ను బయట అమ్మేస్తున్నారు. బుచ్చి పట్టణంలో 25 మెడికల్ షాపులున్నాయి. వీటిలో ముంబాయి రోడ్డులో వున్న నాలుగు షాపులలో శాంపిల్ మందుల అమ్మకాలు బహిరంగంగానే జరుగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అయితే బయట షాపులలో శాంపిల్స్ అమ్మకూడదు. ఈ శాంపిల్స్‌ను ఒక్క డాక్టరు మాత్రమే వుపయోగించాలి. బుచ్చిలో శాంపిల్ మందులను వారానికొకసారి సీజన్ బాయిస్ ద్వారా వస్తున్నాయంటే వీటి అమ్మకాలు ఎంత శృతిమించాయో అర్థం చేసుకోవచ్చు. మత్తు మాత్రలు టైకా, వాల్యూమ్, కాంపోజ్ వంటివి డాక్టర్ల సిఫార్సు లేనిదే అమ్మకూడదు. అయినా వాటి అమ్మకాలు కూడా విచ్చలవిడిగా సాగుతున్నాయి. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మాత్రం నెలకొకసారి వచ్చి తన లంచాల వాటా తీసుకొంటాడే గాని షాపుల వారు ఏమి అమ్ముతున్నారు, ఎలా అమ్ముతున్నారు అన్న ఆలోచన చేయడంలేదు. బుచ్చిలో మెడికల్ షాపులను వున్నతాధికారులెవరైనా తనిఖీ చేస్తే లక్షలాది రూపాయల శాంపిల్ మందులు బయటపడే అవకాశం వుంది.

### కోడూరులో కీచకుడు

పురాణాల్లో వున్న కీచకుడు గురించి అందరికీ తెలిసిందే. కాని కోడూరులో వున్న కీచకుడు కామ పైత్యంతో కన్నూ, మిన్నూ కానక ప్రవర్తించడం చర్చగా మారింది. వ్యవసాయ పనుల పేరుతో కూలీలను పిల్చుకొని, వారిని వాటంగా తన సొంత పొలంలోని విశ్రాంతి గృహంలో వుంచుకొంటాడు. ముఖ్యంగా ముఠాలోని మేస్త్రిని తనకు అనుకూలం చేసుకొని అందులో యుక్త వయస్సు, మైనరు బాలికలను ఎంచుకొని వాళ్లను బురిడీ కొట్టించి అనుభవించడం ఈ కామాంధుడికి అలవాటుగా మారింది. భార్య, ఎదిగిన పిల్లలున్నా ఈ శృంగార పురుషుడి వలలో చాలామంది అమాయక మహిళలు పడుతున్నారు. అతడి దెబ్బకు ఒక కుటుంబం గ్రామం నుంచి వెళ్లిపోగా, చెరువులో సేద్యానికి తోడైన మహిళ యాసిడ్ దాడిలో ప్రాణాలు పోగొట్టుకొంది. ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా నిడమానుహతి మండలం శానమల్లి గ్రామం నుంచి వచ్చిన అన్నెంపున్నెం ఎరుగని ఆడ పిల్లలను బలాత్కారం చేయడంతో వారు రైలెక్కి వెళ్లిపోతుండగా స్టేషన్‌కు తన అనుచరులతో పోయి వారిని తీసుకు రావడానికి ఘర్షణ పడడంతో దిక్కూమొక్కూ లేక గోడుమన్నారు. వీళ్ల మేస్త్రీ బొంగు శ్రీరాములు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కాసులు సమర్పించుకొని కామాంధుడు బయట పడ్డట్లు తెలుస్తోంది. గతంలో పలుసార్లు జైలు శిక్షలో రాటు దేలిన ఈ వ్యక్తిని ఎదుర్కోవాలంటే స్థానికులు జంకుతున్నారు.

### బుచ్చి ఎంపిపిగా ఏటూరి

ఎట్టకేలకు బుచ్చిరెడ్డిపాళెం మండల పరిషత్ అధ్యక్షుడిగా రేబాలకు చెందిన ఏటూరి శివరామకృష్ణారెడ్డి అభ్యర్థిత్వం ఖరారైంది. ఎంపిపి విజయ భాస్కరరెడ్డి రాజీనామా అనంతరం కొత్త ఎంపిపి ఎన్నిక మీద వాడి వేడిగా రచ్చలు, చర్చలు జరిగాయి. ఈ ఎంపిక కోసం బుచ్చి కాంగ్రెస్‌ను రెండు వర్గాలుగా చీలి పోటీదారులు సీతారామిరెడ్డి, శివరామకృష్ణారెడ్డి పక్కన చేరిన సంగతి విదితమే. ఆఖరుకు అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి జోక్యం చేసుకొని చాకచక్యంగా కర్ర విరగకుండా, పాము చావకుండా సమస్యను చక్కబెట్టారు. దీనికి గాను జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డిని పెద్ద మనిషిగా చేసి సీతారామిరెడ్డిని బుజ్జగించే ప్రయత్నం చేశారు. దీంతో సీతారామిరెడ్డి తప్పుకోవడంతో ఏటూరి ఎంపిక ఖరారైంది. నూతన ఎంపిపిగా 29న ఏటూరి శివరామకృష్ణారెడ్డి పదవీ బాధ్యతలు చేపడతారు. ఈ ఎంపికతో మండల కాంగ్రెస్ నాయకులు, అల్లూరు ఎమ్మెల్యే ఊపిరి పీల్చుకొన్నట్లయింది.




బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై నెల్లూరు వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజశేఖర్, జాయింట్ కలెక్టర్ శ్రీధర్ ప్రక్కన కూర్చొని వున్నారు.

## దొంగలు


5వ పేజీ కొరవ

ణ్యం అనే యువకుడు కూడా వున్నప్పటికీ పోలీసులు అతడిని విచారించడం లేదంటున్నారు. పోలీసులు రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

## పోలేరమ్మ

5వ పేజీ కొరవ

కాగితాలు చూపి తనకు డబ్బివ్వమంటున్నాడు. 30 ఏళ్ల నుంచి దేవస్థానానికి వచ్చిన ఆదాయాన్ని నాగరత్నం వర్గీయులు స్వాహాచేసి కమిటీ రిజిష్టర్ పేరిట స్వాహాకు ఎత్తు వేసిన దృష్ట్యా ఆదాయం వచ్చే ఈ దేవాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేస్తే బాగుంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. మొత్తం మీద గ్రామదేవత ఆలనా, పాలనపై పోలీస్ స్టేషన్‌లో పంచాయతీ పెట్టడం నాయుడుపేటలో చర్చనీయాంశమయ్యింది.




**నాల్గవ వార్షికోత్సవ స్వాగత సుమాంజలి!**

ప్రారంభించిన అనతి కాలంలోనే A.P. టూరిజం వారి ప్రతిష్టాత్మకమైన ఎక్స్‌లెన్స్ అవార్డును అందించిన మీ అందరి ఆదరాభిమానాలకు, మీరు అందించిన ఎనలేని ప్రోత్సాహానికి మీ డిఆర్ ఉత్తమ మీకు కృతజ్ఞతలతో సమర్పించుకొంటున్న అరుదైన విందుల విహారం!

| | | కేవలం |
|---|---|---|
| 8-11-2004 | ప్యూర్ వెజిటేరియన్ ఫుడ్ కౌంటర్లు అన్‌లిమిటెడ్ ఐటమ్స్<br>రాత్రి గం॥ 7.00 నుండి | 75/- |
| 9-11-2004 | వార్షికోత్సవ స్పెషల్ బఫేలంచ్/డిన్నర్<br>గం॥ 12.30 నుండి 3.30 ని॥ - 7.30 నుండి 11.00<br>వివిధ రకాల నోరూరించే వంటకాల పసందైన విందు | 150/- |
| 10-11-2004 | నెల్లూరు వంటకాల ప్రత్యేక బఫే లంచ్/డిన్నర్<br>గం॥ 12.30 నుండి 3.30ని॥ - 7.30 నుండి 11.00<br>35 రకాల నెల్లూరు ప్రత్యేక వంటకాల విందు భోజనం | 175/- |

వార్షికోత్సవ ప్రత్యేక కానుక: హాయిగా - ఉషారుగా షికారు పోదమా! కారులో తీర్థయాత్ర - కాదు కాదు విహార యాత్ర. అంతేనా మెదడుకు మేత - సాహసం. వినోదాల మేళవింపు. రాత్రికి పసందైన విందు భోజనం. గెలుపొందిన వారికి నగదు బహుమతులు. తిరిగొచ్చిన వారికి జ్ఞాపికలు ఇంకా కానుకలు మరెన్నో.

ఫ్యామిలీ ఫన్ కార్ ర్యాలీ 7.11.2004

9.11.2004 రాత్రి గం॥ 8ల నుండి మనసును ఆహ్లాదపరిచే కల్చరల్ ప్రోగ్రామ్స్

డి.ఆర్. ఉత్తమ ★★★ హోటల్
DR UTTHAMA HOTEL
23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines